RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి
చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 51 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 14 బుధవారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## వైద్య ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ పర్యటన



(నగర నిజం ) సంగారెడ్డి నియోజక వర్గంలో రహదారుల అభివృద్ధి పనులకు రూ.90 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ,ఐబీ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను,పోతిరెడ్డిపల్లి ఎన్ హెచ్ 65 రోడ్డు నుంచి భూలక్ష్మమ్మ, కలివేముల రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ, టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి,కలెక్టర్ క్రాంతి వల్లూరు జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య వివిధ శాఖల అధికారులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీని నిర్మించి ప్రపంచ స్థాయిలోనే మొదటి వరుసలో నిలిపేందుకు కృషి చేస్తాం

- ఐటీ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు
- సోనియా గాంధీ పుట్టిన రోజు నాటికి గర్ల్స్ అండ్ బాయ్స్ స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేక హాస్టళ్ళ నిర్మాణం:మంత్రి వెల్లడి









కందుకూరు,మే13(నగరనిజం) :ఫ్యూచర్ సిటీని నిర్మించి ప్రపంచ స్థాయిలోనే మొదటి వరుసలో నిలిపేందుకు కృషి చేస్తామని ఐటీ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండల పరిధిలో ఉన్న ఫ్యూచర్ సిటీలోని పనుల పురోగతిపై ఆయన స్థానిక నాయకులతో కలసి సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ,ప్రపంచంలో మరో ఫ్యూచర్ సిటీ నిర్మాణం మన మహేశ్వరం నియోజకవర్గంలో చేపడుతున్నట్టు ఆయన వెల్లడించారు.దీని ద్వారా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం ద్వారా దాదాపుగా లక్ష ఉద్యోగాలు ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.డిసెంబర్ 9న రోజున సోనియా గాంధీ పుట్టిన రోజు నాటికి గర్ల్స్ అండ్ బాయ్స్ స్కిల్ యూనివర్సిటీ ద్వారా ప్రత్యేక హాస్టల్ల నిర్మాణం ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు.వైస్ ఛాన్సర్ సుబ్బారావు పర్యవేక్షణలో ఈ పనులు వేగవంతమవుతున్నాయని మంత్రి తెలియజేశారు.ఫోర్త్ సిటీలో నడుస్తున్న పనులను టెక్ మహీంద్రా ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో పనులు వేగవంతం అవుతున్నాయని ఆయన తెలియజేశారు. దీని ద్వారా తెలంగాణ జిల్లాల కేంద్రాలలో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణాలు చేపట్టి అందులో యువతకు స్కిల్ ప్రొఫైల్ ద్వారా వారిని తీర్చిదిద్ది ఉపాధి కల్పిస్తామని మంత్రి తెలిపారు.ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల ఆదరణ పొందుతున్నామని దీనిని ఓర్వలేక ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో భాగంగా కొన్ని అవాంతరాల నుండి తట్టుకొని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా చూసుకుంటున్నామని కానీ ప్రతిపక్ష రాజకీయ నాయకులు ఓర్వలేక నిస్సిగ్గుతో తమ ప్రభుత్వంపై మండిపడుతూ ఒంటి కాలుపై లేచి నిలబడుతున్నారని ఆయన మండిపడ్డారు. రానున్న భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం ఇలానే హామీల నెరవేర్చుకుంటూ పోతే తమ భవిష్యత్తు ఏమైపోతుందోనని గగ్గోలు పడుతున్నారని ఆయన తెలిపారు.గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏలిన కేసిఆర్ మిగులు బడ్జెట్ను ఉంచకపోగా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి లాగి సర్వ నాశనం చేశారని ఆయన ఎద్దేవ చేశారు.దీని ద్వారా కొన్ని అప్పులు తీసుకువచ్చి ప్రభుత్వ అధికారులకు,ప్రభుత్వ శాఖల్లో పని చేసే అధికారులకు అందరికీ ఒకటవ తేదీ నాటికి జీతభత్యాలు అందజేసిన ఘనత తమ ప్రభుత్వనిదేనని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో వేతనాలకు ప్రతి ఒక్క ఉద్యోగి ఎదురుచూసి అలసట పొందేవారని ఆయన గుర్తు చేశారు.ప్రభుత్వము ఒకవేళ చెడ్డ పనులు చేస్తూ ఉంటే ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని,మంత్రులను,ఎమ్మెల్యేలను కూర్చోబెట్టి వారికి సూచనలు,సలహాలు ఇచ్చి రాష్ట్రాన్ని చక్కదిద్దే ఏర్పాటు చేయాలే కానీ మంచి పనులు చేస్తుంటే వారికి ఎందుకు మండిపాటు అని ఆయన ప్రశ్నించారు.ఈ సమావేశంలో దేప భాస్కర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి కందుకూరు మండలం మాజీ జెడ్పిటిసిలు బొక్క జంగారెడ్డి ఏనుగు జంగారెడ్డి మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు దంతోజు నరసింహ చారి ఎండి.అఫ్జల్ బేగ్,సరికొండ జగన్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో యువకుడి మృతి





కందుకూరు,మే13(నగర నిజం) గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి జరిగింది.కందుకూరు పోలీసుల కథనం ప్రకారం సోమవారం రాత్రి కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగల జాతర కార్యక్రమాన్ని తిలకించడానికి గూడూరు గ్రామానికి చెందిన పోలదాస్ రాజు (40)తన ఫ్యాషన్ ప్రో బైక్ నెంబర్ టిఎస్ 08 ఈబి 9904 వెళ్లి స్వామివారి దర్శనం చేసుకొని తిరిగి తన స్వగ్రామమైన గూడూరు గ్రామానికి వెళుతుండగా కందుకూరు ఎక్స్ రోడ్ లోని ఏఎస్ హెూటల్ వద్ద గుర్తు తెలియని వాహనం రాజు బైక్ ను వెనకాల నుండి ఢీకొట్టడం వల్ల అతని ముందు నడుచుకుంటూ ప్రయాణిస్తున్న వెళ్తున్న ఇద్దరు మను,జగన్లను ఢీకొట్టాడని పోలీసులు వెల్లడించారు.దీంతో మృతుడు రాజు అక్కడికక్కడే రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి.అలాగే మను అనే వ్యక్తికి కూడ తీవ్ర గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.దీంతో స్థానికంగా ఉన్నవారు108 కి కాల్ చేయగా ఘటన స్థలానికి వెంటనే వచ్చి సిబ్బంది రాజుని పరీక్షించగా అప్పటికే మరణించినట్టు నిర్ధారించారు.మరో వ్యక్తి మను గాయపడడంతో అతన్ని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. సంఘటనా ప్రదేశంలో ఉన్న సురేందర్ అనే వ్యక్తి మృతిని భార్య జ్యోతికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు.మృతుని భార్య ఫిర్యాదుపై రోడ్డు ప్రమాదంలో పోల్ దాస్ రాజు మృతి చెందినట్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కందుకూరు సిఐ సీతారాం తెలిపారు.

## కార్మికుల పాలిట శాపంగా లేబర్ కోడ్‌లు

- తుర్కయంజాల్ సీఐటీయూ నాయకులు ఆశీర్వాదం
- ఇబ్రహీంపట్నం ఆర్టీఏకు సమ్మె నోటీసు అందజేత



ఇబ్రహీంపట్నం, మే 13 ( నగరనిజం ) : కార్మికుల శాపంగా లేబర్ కోడ్ లు మారాయని తుర్కయంజాల్ మున్సిపల్ సీఐటీయూ నాయకులు జే.ఆశీర్వాదం అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మిక చట్టాలను పరిరక్షించాలని, కనీస వేతనాలు రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలని ఇతర ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా అఖిలభారత కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్ ల ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మంగళవారం మన్నెగూడలోని ఇబ్రహీంపట్నం ఆర్టిఏ అధికారికి సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, పెట్టుబడి దారి అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. 29 కార్మిక చట్టాలను హక్కులను కాలరాస్తూ కార్మిక వర్గ ఐక్యతను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తుందని కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. కార్మికులంతా 20న జరిగే సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని నిరసనలు కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కడారి రాములు, తుర్కయంజాల్ టాటా ఏస్ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు రొక్కం శేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్‌లో మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు జరిగినా కుర్చీ మాత్రం బిజెపిదే

- తాండూర్ పట్టణ బిజెపి అధ్యక్షులు నాగారం మల్లేశం



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 13:తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ప్రభుత్వం ఎప్పుడు నిర్వహించిన తాండూర్ పట్టణ మున్సిపల్ చైర్మన్ కుర్చీ పదవి బిజెదేనని తాండూర్ పట్టణ బిజెపి అధ్యక్షులు నాగారం మల్లేశంమంగళవారం రోజు పత్రికా ప్రకటన ద్వారా ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర, జిల్లా బిజెపి సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు అందరి సమన్వయంతో తాండూర్ పట్టణ కార్యవర్గం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.వచ్చే మున్సిపల్ ఎన్నికలలో బిజెపి పార్టీ మహిళలకు, యువతకు పార్టీ పెద్దపీట వేస్తుందని ఆరకంగా పార్టీని బలోపేతం చేసే విధంగా కృషి చేస్తామని ఆయన అన్నారు.ప్రస్తుత భారత ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్ ఆపరేషన్ సింధూరం విజయవంతం కావడంలో దేశ ప్రజల్లో మోడీ నాయకత్వం, బిజెపి పార్టీపై నమ్మకం బలంగా పెరిగిందని అలాగే మోడీ నాయకత్వంలో భారతదేశం సురక్షితంగా ఉంటుందని యావత్ దేశ ప్రజలకు ఒక నమ్మకం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయంలో మహిళలకు యువతకు వృద్ధులకు అభివృద్ధి ఫలాలు అందే విధంగా ప్రపంచంలోని నాలుగవ ఆర్థిక దేశంగా ఎదగడం భారత ప్రజలకు గర్వంగా ఉందని పేర్కొన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలి

- యాచారం మాజీ జెడ్పీటీసీ కందుకూరి రామచంద్రయ్య



ఇబ్రహీంపట్నం, మే 13 ( నగరనిజం ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులను సిబిల్ స్కోర్ ఆధారంగానే ఎంపిక చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని యాచారం మాజీ జెడ్పీటీసీ కందుకూరి రామచంద్రయ్య తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ...సిబిల్ స్కోర్ నిబంధన వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు 6000 కోట్ల రూపాయలతో 5 లక్షల మందికి రుణాలు ఇవ్వాలని నిర్ణయం చేసి దరఖాస్తులు స్వీకరించిందని, దరఖాస్తులు స్వీకరణ పూర్తి అయిన తర్వాత సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం లబ్ధిదారుల నోట్లో మట్టి కొట్టడమే అవుతుందని విమర్శించారు. కనీసం 10 లక్షల వరకు నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. ప్రభుత్వం నిర్ణయం వలన అనేక మంది నిరుద్యోగులకు ఒక్కరికి కూడా రాజీవ్ యువ వికాసం రుణాలు వచ్చే అవకాశం లేదని అన్నారు. నిరుద్యోగులకు అండగా ఉంటామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం రాజీవ యువ వికాసానికి షరతులు విధించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తక్షణమే రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ నిబంధనను తొలగించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడికి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రుణాలు మంజూరు చేసి నిరుద్యోగులకు అండగా నిలవాలని ఆయన కోరారు.

## ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో గెలుపొందిన మణిప్రసాద్‌ను సన్మానించిన ఎమ్మెల్యే జీయంఆర్



మే,13(నగరనిజం ప్రతినిధి):మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామానికి చెందిన మణి ప్రసాద్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియాలో పలు ఛానల్లో కరస్పాండెంట్ గా పనిచేశారు.ఇటీవల మహబూబ్నగర్ ప్రెస్ క్లబ్ ఎన్నికలో ఇండిపెండెంట్ గా పోటీ చేసి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీగా అత్యధిక మెజార్టీతో గెలిచారు.ఈ సందర్భంగా మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డి గేట్ సెక్రటరీగా గెలుపొందిన మనీ ప్రసాద్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.పత్రికా రంగంలో మున్ముందు మరెన్నో పదవులు సాధించాలని ఎమ్మెల్యే కోరారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

- శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పూజలు



ఇబ్రహీంపట్నం, మే 13 (నగరనిజం ) : శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కోరారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి మాట్లాడుతూ... శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా వర్ధిల్లాలని కోరినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని పేర్కొన్నారు. దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలన్నారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రజలంతా సుఖ,సంతోషాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని ఆ రేణుక ఎల్లమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి వైభవంతో గ్రామానికి ఆధ్యాత్మికం రావాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో తొర్రూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని పెద్ద ఎత్తున నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు వివరించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శేకర్ గౌడ్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఉప్పరిగూడ పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, మాజీ జెడ్పీటీసీ మహిపాల్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జడల రవీందర్ రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ పేరిట అధిక డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేటు వ్యక్తులుపై చర్య

- రైతులు భూమి రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ లో దళారులను నమ్మి మోసపోవద్దు
- రైతులు మీసేవ,సిఎస్సి సెంటర్ల లో మాత్రమే స్లాట్ బుకింగ్ చేసుకోవాలి-తాసిల్దార్ కృష్ణయ్య



మే 13,(నగరనిజం ప్రతినిధి) :మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల తహసిల్దార్ కార్యాలయానికి వివిధ ధ్రువీకరణ పత్రాలకై వచ్చే అర్జీదారులు నేరుగా కార్యాలయానికి రావాలని మండల తహసిల్దార్ కృష్ణయ్య మంగళవారం విలేకరులతో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యవర్తులను ఆశ్రయించవద్దని, అర్జీదారులు కార్యాలయానికి వస్తే తమ సిబ్బంది సకాలంలో ప్రజలకు సమాచారంతో పాటు అర్హులైన అర్జీదారులకు సంబంధించిన ధృవీకరణ పత్రాలు అందిస్తామని తెలిపారు. అదేవిధంగా మీసేవ ద్వారానే రైతులు తమ భూములను రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాల ద్వారానే స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు. భూభారతి 2025 చట్టం ప్రకారం రైతులు మీసేవ ద్వారా మాత్రమే స్లాట్ బుకింగ్ చేసుకోవాలని ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి మోసపోవద్దని తాహసిల్దార్ కృష్ణయ్య సూచించారు.


# జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ మెదక్ జిల్లా వైస్ చైర్మన్‌గా మల్లేష్ యాదవ్



మెదక్ బ్యూరో /నగర నిజం-తూప్రాన్జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ( నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్) మెదక్ జిల్లా వైస్ చైర్మన్ గా మల్లేష్ యాదవ్ కు నియామక పత్రం అందజేసినట్లు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఎంవిఎల్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ తనకు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వైస్ చైర్మన్ గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహిస్తానని పేర్కొన్నారు. తనకు మెదక్ జిల్లా వైస్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించిన జాతీయ చైర్మన్ డాక్టర్ ఎం వి ఎల్ నాగేశ్వరరావు కు, జాతీయ వినియోగదారుల ఫోరం ప్రచార కమిటీ చైర్మన్ పొట్టపెంజర రమేష్ కు, మెదక్ జిల్లా చైర్మన్ బాలసాయి హరిప్రసాద్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మెదక్ జిల్లా వినియోగదారుల హక్కుల కమిషన్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన మల్లేష్ యాదవ్ ను పలువురు అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమాచార శాఖ కమిషనర్‌గా దేశపాల్ భూపాల్

- సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన భూపాల్
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో ఆర్టిఐ కమిషనర్ గా నియమితులైన భూపాల్



రాజేంద్రనగర్, మే 13(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం చెందిన సీనియర్ అడ్వకేట్ దేశ పాల్ భూపాల్ రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్గా నియమితులయ్యారు. దళిత సామాజిక వర్గానికి చెందిన సీనియర్ న్యాయవాది సమాచార శాఖ కమీషనర్ గా నియమితులు కావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మాణిక్యమ్మ కాలనీకి చెందిన దేశ పాల్ భూపాల్ ప్రస్తుతం సీనియర్ న్యాయవాదిగా కొనసాగుతున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు భూపాల్. ఈ తరుణంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో తెలంగాణ ప్రభుత్వం భూపాల్ ను సమాచార శాఖ కమీషనర్ గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు భూపాల్. ఈ మేరకు తనను సమాచార శాఖ కమీషనర్ గా నియమించినందుకుగాను ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాలువా కప్పి కృతజ్ఞతలు చెప్పారు. అదేవిధంగా తనను సమాచార శాఖ కమీషనర్ గా నియమింపజేయడంలో ఎంతగానో కృషి చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు సైతం భూపాల్ కృతజ్ఞతలు చెప్పారు. ప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని భూపాల్ ప్రకటించారు. సమాచార శాఖ కమీషనర్ గా ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# చదువుల తల్లి పూజ అందరికీ ఆదర్శం కావాలి

## - చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ -









- పదో తరగతి పరీక్షల్లో సత్తా చాటిన పెద్ద షాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని పూజ
- 574 మార్కులతో రంగారెడ్డి జిల్లాలో 3వ స్థానాన్ని దక్కించుకున్న పూజ
- పూజతో పాటు పదో తరగతిలో పాసైన విద్యార్థులను ఘనంగా సన్మానించిన నాయకులు, పోలీసులు
- చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా విద్యార్థులకు సన్మాన సభ

రాజేంద్రనగర్, మే 13(నగరనిజం ప్రతినిధి):కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా పెద్ద షాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ పదో తరగతిలో సత్తా చాటిన పూజ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని శంషాబాద్ మండల్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ పిలుపునిచ్చారు. 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించడం ద్వారా రంగారెడ్డి జిల్లా లోనే 3వ స్థానాన్ని దక్కించుకోవడం ద్వారా పూజ పెద్ద షాపూర్ ప్రభుత్వ పాఠశాల పేరును ప్రపంచానికి చాటడం గర్వంగా ఉందన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న పూజ ఇటీవల 10వ తరగతి పరీక్షల్లో సత్తా చాటింది.600 మార్కులకు గాను 574 మార్కులు సాధించడం ద్వారా జిల్లా లోనే మూడవ స్థానాన్ని దక్కించుకొని కాలర్ ఎగరేసింది. ఈ నేపథ్యంలో పదో తరగతి పరీక్షల్లో టాపర్ గా నిలిచిన పూజతో పాటు ఫస్ట్ క్లాస్ లో పాస్ అయిన పెద్ద షాపూర్ హైస్కూల్ విద్యార్థులకు స్థానిక మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు సన్మాన సభ ఏర్పాటు చేశారు. స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన సన్మాన సభకు శంషాబాద్ మండల్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరుకాగా... శంషాబాద్ ఎస్సై నరసింహ రావు ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన చెక్కల ఎల్లయ్య ముదిరాజ్.... నేటి పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లలో చదివేందుకు ఉత్సాహం చూపిస్తున్నారని అన్నారు. ఈ తరుణంలో ఓ సాధారణ వాచ్మెన్ కుటుంబానికి చెందిన పూజ ఎంతో కష్టపడి పదో తరగతిలో 574 మార్కులు సాధించి కార్పొరేట్ స్కూళ్లను తలదన్నిందని చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. పూజ రంగారెడ్డి జిల్లా లోనే 3వ స్థానాన్ని దక్కించుకోవడం ద్వారా పెద్ద షాపూర్ ప్రభుత్వ పాఠశాల పేరు ప్రఖ్యాతలను ప్రపంచానికి చాటిందని ఆయన అభినందించారు. అదేవిధంగా పూజతో పాటు మంచి మార్కులతో ఫస్ట్ క్లాస్ లో పాసైన సిద్దు, వర్షినిని సైతం ఆయన అభినందించారు. తాము కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి రాజకీయంగా ఎదిగామని ఎల్లయ్య గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి మార్కులు సాధించి జిల్లాలోనే టాపర్ గా నిలిచిన విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో జోలికి వెళ్లకుండా ప్రభుత్వ గురుకుల కళాశాలల్లోనే చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

- విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకోవాలి - మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్

ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ మంచి మార్కులు సాధించడం ద్వారా పెద్ద షాపూర్ ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరు తెచ్చిన విద్యార్థులను స్థానిక మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ అభినందించారు. ప్రతి ఒక్క విద్యార్థి పూజతోపాటు తోటి విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి జీవితంలో పైకి రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా విద్యార్థులు తమ భవిష్యత్తుపై లక్ష్యాలను నిర్దేశించుకోవాలని చుక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ దిశా నిర్దేశం చేశారు. పెద్ద షాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జిల్లాలో టాపర్ గా నిలవడం అభినందనీయమన్నారు. కష్టపడి చదివి 574 మార్కులతో జిల్లాలోనే టాపర్ గా మూడవ స్థానాన్ని దక్కించుకున్న పూజలు ఎస్ఐ నరసింహారావు అభినందించారు. పూజ సాధించిన విజయం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆదర్శమన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి పూజను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువుల్లో రాణించాలని ఎస్సై నరసింహారావు ఆకాంక్షించారు.

- విద్యార్థులకు చెక్కల ఎల్లయ్య, ఎస్సై నరసింహారావు నజరానా

పదో తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి సత్తా చాటిన పూజకు చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ 10 వేల నజరానా అందజేశారు. అదేవిధంగా పదో తరగతి పరీక్షల్లో ఫస్ట్ క్లాసులో పాసైన సిద్దు, వర్షిని కి చెరో 5000 చొప్పున నజరానా అందజేశారు ఎల్లయ్య ముదిరాజ్. మరోవైపు పదో తరగతి పరీక్షల్లో 574 మార్కులతో జిల్లా లోనే మూడవ స్థానాన్ని దక్కించుకున్న పూజకు శంషాబాద్ ఎస్సై నరసింహారావు 6 వేల నజరానా అందజేశారు. ఈ సందర్భంగా పూజ, సిద్దు, వర్షిని తోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

# ఎంబిబిఎస్ డాక్టర్ కావడమే నా లక్ష్యం -పూజ

- తల్లిదండ్రుల సహకారం...ఉపాధ్యాయుల వల్లనే ఘనత సాధించానన్న పూజ
- ఉపాధ్యాయుల బెత్తం దెబ్బలకు భయపడ రాదని హితవు



రాజేంద్రనగర్, మే 13(నగరనిజం ప్రతినిధి):పదో తరగతి పరీక్షల్లో టాపర్గా నిలిచిన తాను భవిష్యత్తులో ఎంబిబిఎస్ డాక్టర్ కావాలన్నదే తన జీవిత లక్ష్యమని ప్రకటించారు పూజ. తల్లిదండ్రులు అందించిన సహకారం.... ఉపాధ్యాయుల బెత్తం దెబ్బలతోనే తాను కష్టపడి పదో తరగతిలో ర్యాంకును సాధించినట్లు పూజ పేర్కొన్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి ఒక్కరూ తనలాగా కష్టపడి జిల్లాలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించాలని పూజ తోటి విద్యార్థులకు సూచించారు. శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ పదో తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించిన పూజ అందరి చేత ప్రశంసలు అందుకుంది. స్కూల్ ఆవరణలో చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం అందుకున్న పూజ అనంతరం తన అభిప్రాయాలను తోటి విద్యార్థులతో పంచుకుంది. విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులు బెత్తం దెబ్బలు కొడతారని, అయితే ఉపాధ్యాయులు బెత్తం దెబ్బలు కొడతారని విద్యార్థులు భయపడరాదని సూచించారు. తల్లిదండ్రుల దీవెనలతో పాటు ఉపాధ్యాయుల ఆశీస్సులు ఉంటేనే జీవితంలో పైకి రాగలుగుతామని పూజ అభిప్రాయపడ్డారు. తన తల్లిదండ్రులు పరమేశ్వర్ జమున పెద్ద షాపూర్ తండా లోని కేకే ఫామ్ హౌస్ లో వాచ్మెన్ గా విధులు నిర్వర్తిస్తూ తనను ఎంతో కష్టపడి చదివించారని పూజ గుర్తు చేసుకున్నారు. తల్లిదండ్రుల ఆశీస్సులతో పాటు ఉపాధ్యాయుల శిక్షణ ఫలితంగానే తాను పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి జిల్లాలో 3వ స్థానాన్ని దక్కించుకోవడం ఆనందంగా ఉందన్నారు. పదవ తరగతిలో టాపర్ గా మార్కులు సాధించిన తాను ప్రైవేటు కార్పొరేట్ కళాశాల్లో కాకుండా ప్రభుత్వ కళాశాలలో చదివి జీవితంలో పైకి రావాలని నిర్ణయించుకున్నట్లు పూజ పేర్కొన్నారు. తనతో పాటు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన తోటి విద్యార్థులు అందరినీ పూజ అభినందించారు. భవిష్యత్తులో వారంతా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. తాను కష్టపడి చదివి జిల్లాలో 3వ స్థానాన్ని దక్కించుకున్నానని అయితే ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించేలా కష్టపడి చదవాలని పూజ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తనకు ఘనంగా సన్మానం ఏర్పాటు చేయడంతో పాటు ఆర్థిక పారితోషికం అందించిన చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, ఎస్ఐ నరసింహారావు తో పాటు మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ కు పూజ కృతజ్ఞతలు చెప్పారు.



# వ్యవసాయ క్షేత్రంలో కొడవలితో గడ్డి కోస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి



కందుకూరు,మే 13(నగర నిజం): వ్యవసాయ క్షేత్రంలో కొడవలితో గడ్డి కోస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి మృతి మంగళవారం ఉదయం జరిగింది కందుకూరు ఎస్సై పరమేష్ కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి కందుకూరు మండలం పరిధిలోని మాదాపూర్ గ్రామానికి చెందిన మంద రాములు 49 మంగళవారం ఉదయం తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి ఎప్పటిలాగే వ్యవసాయ పనులు చేసుకునేందుకు వెళ్లగా వరాలకు ఉన్న గడ్డిని కోస్తుండగా వరాల గట్టుపై ఉన్న బోరు విద్యుత్ వైర్ ను గమనించకపోవడం వల్ల విద్యుత్ షాక్కు గురై మరణించినట్లు ఎస్సై తెలిపారు తన వ్యవసాయ క్షేత్రానికి అనుకొని ఉన్న మంద యాదయ్య అనే వ్యక్తి వ్యవసాయ భూమికి పశు వుల గడ్డి కోసుకు రావడానికి వెళ్లారని అట్టి భూమిలో బోరు మోటార్ యొక్క విద్యుత్ కేబుల్ పొలంలోని వరానికి అనుకొని ఉండిందని మృతుడు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొనడం జరిగిందని ఎస్ఐ తెలిపారు అది గమనించని రాములు వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వరానికి గడ్డి కోస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైయర్లు కానీ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడని అన్నారుమోటారు యొక్క విద్యుత్ కేబుల్‌కు తగిలి విద్యుత్ షాక్‌కు గురై నేలపై పడిపోయాడు మరియు చేతులకు కాలిన గాయాలు అయ్యాయని గ్రామస్తులు అతనిని గమనించగా అతను అప్పటికే చనిపోయాడు.మృతుని కొడుకుభాస్కర్ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నాము అని కందుకూరు పోలీసులు తెలిపారు.

# శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం



ఖమ్మం: మే 13, ( నగర నిజం ప్రతినిధి ) :ఖమ్మం వీడియోస్ కాలనీ శ్రీ సాయిబాబా ధ్యాన మందిరంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు . ఉదయం 40 మందితో సాధన సాయంత్రం గురుపూజ కేక్ కటింగ్ సత్సంగ్ అనంతరం ప్రసాదాల వితరణ జరిగింది . ఈ సందర్భంగా నిర్వాకులు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 184 దేశాలలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ద్వారా యోగ మరియు ధ్యానం ని ప్రజలకు అందిస్తున్నారని , మన భారత దేశంలో వ్యక్తి వికాస కేంద్ర ద్వారా సుమారు లక్ష మంది విద్యార్థులకు ఉచితంగా విద్య అందిస్తూ. మన దేశంలో 60 నదులను పునరుద్ధరణ చేశారు . అలాగే కోటి మొక్కలను ఈ సంస్థ ద్వారా నాటారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ కో ఆర్డినేటర్ వెంకట్ శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి గోపాల్ రావు లక్ష్మణ్ సత్యవతి హరిబాబు బద్రి నారాయణ పాల్గొన్నారు .

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి అంటే స్కిల్స్ అవసరం మామిడాల శివ కుమార్







ఖమ్మం నగరంలోని సమర్థనం దివ్యంగుల సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభమైన మూడు నెలల ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని విద్యావేత్త డా. మామిడాల శివ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి అంటే స్కిల్స్ అవసరం అని కంప్యూటర్ శిక్షణతో ఉద్యోగాలలో రాణించ వచ్చని అన్నారు. కంప్యూటర్ స్కిల్స్ ఉంటే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మహిళలకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఏర్పాటు చేయడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న నిర్వాహకులను మరియు సమర్థనం దివ్యంగుల సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా సమర్థనం రాష్ట్ర కో ఆర్డినేటర్ నలుపు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి ద్యేయంగా శిక్షణ కొనసాగుతుందని సృజనాత్మకత పెరుగుతుందని అన్నారు. 25 మంది మహిళలకు మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కోర్సులో చేరిన వారికి బ్యాగ్, మెటీరియల్, నోట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో వర్సటైల్ ఐటీ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోడిరెక్క ఉమా శంకర్, కమ్యూనికేషన్ స్కిల్స్ బోధకులు రచ్చ సతీష్ మోహన్, ట్రైనర్ కల్లెపు అఖిల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నమాచార్య జయంతి వేడుకలు

- హరినామ సంకీర్తనలతో మారుమోగిన గోపాల్ బాబా వారి ఆశ్రమం



పిఠాపురం మే 13 (నగరనిజం న్యూ స్) పద కవితా పితామహుడు శ్రీ శ్రీ శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు వారి 617 వ జయంతి సందర్భంగా పిఠాపురం శ్రీ గోపాల్ బాబా వారి ఆశ్రమంలో శ్రీ అన్నమయ్య కళాక్షేత్రం కాకినాడ జిల్లా వారి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా అన్నమయ్య జయంతి కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీ విజయ శంకర స్వామీజీ అలాగే విశ్వభారతానంద స్వామి కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీ గండి కొండలరావు నాని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఆధ్యాత్మిక ధార్మిక సభ్యులు తోట ఏడుకొండల రామకోటి సుబ్బారావు అలాగే జిల్లా అన్నమయ్య కళాక్షేత్ర అధ్యక్షులు సాన నూకరాజు సమన్వయకర్త సునీత అలాగే జిల్లా కమిటీ సభ్యులు దాసరి సూర్యనారాయణ బావిశెట్టి వెంకటరావు పైల అప్పలరాజు పిఠాపురం పట్టణ కన్వీనర్ జిల్లా కమిటీ మెంబర్ యడ్ల ప్రభాకర రావు గొల్లప్రోలు మండల కన్వీనర్ భవిరిశెట్టి వెంకటేశ్వరరావు గారు పిఠాపురం మండల కన్వీనర్ మిర్యాల వీర వెంకటరమణ జిల్లా ప్రముఖులందరూ కూడా పాల్గొన్నారు .



# జాతీయ బి.సి లిబరేషన్ టైగర్ ఫోర్స్ వైస్ ప్రెసిడెంట్‌గా డా. చంద్రశేఖర్ నియామకం



హైదరాబాద్.మే13 .(నగరనిజం న్యూస్) జాతీయ బి.సి లిబరేషన్ టైగర్ ఫోర్స్ వైస్ ప్రెసిడెంట్ గా డా. చంద్రశేఖర్ నియమితులైనారు. మంగళవారం జాతీయ బి.సి భవన్ నందు రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, మరియు జాతీయ బి.సి కొ ఆర్డినేటర్ ర్యాగా ఋషి అరుణ్ కుమార్ సమక్షం లో ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. అనంతరం జాతీయ బి.సి లిబరేషన్ టైగర్ ఫోర్స్ వైస్ ప్రెసిడెంట్ డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ కృష్ణన్న పుట్టుకతోనే నాయకుడు. కృష్ణన్నను ఏ పార్టీ నాయకుడు తయారు చేయలేరు అన్నారు.. ఏ పదవి లేకుండానే ప్రజా నాయకుడు (మాస్లీడర్) గా ఎదిగాబు. నాయకుడనే పదానికి కొత్త అర్థం సృష్టించారు. ప్రజల కోసం – ప్రజల అభివృద్ధి కోసం పోరాడి కొత్త–కొత్త స్కీములు పెట్టించడం కోసం ఉద్యమాలు చేసి రికార్డు సృష్టించారన్నారు.చాలా ఉద్యమాలు నాయకుల చుట్టూ తిరుగుతాయి. రాజకీయ పార్టీల చుట్టూ తిరుగుతాయి. తమ తమ అభివృద్ధి కోసం స్వార్థంతో తిరుగుతారు. కానీ బిసి అగ్రనేత ఆర్ కృష్ణన్న ఉద్యమాలు, ప్రజల సమస్యల చుట్టూ, వాటి పరిష్కారాల కోసం, తద్వారా ప్రజల అభివృద్ధి కోసం తిరుగుతున్నాయి అన్నారు.విద్యార్థులు, నిరుద్యోగులు, పేద ప్రజలు, ఉద్యోగులు, ఎస్సీ/ఎస్టీ/బిసి ప్రజల సమస్యలు ఇలా అన్ని వర్గాల సమస్యలపై ఉద్యమాలు చేపట్టిన ఘనత కృష్ణన్నకే దక్కుతుంది. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్ష పార్టీల కంటే కృష్ణన్ననే ముందుండి పోరాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బి.సి లిబరేషన్ టైగర్ ఫోర్స్ అధ్యక్షులు జి. రాజ్ గోపాల్ యాదవ్, జాతీయ బి.సి యువజన సంఘం ఉపాధ్యక్షులు కిశోర్ యాదవ్, నీల వెంకటేష్, కౌశిక్, వంశీ, బాలయ్య, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈటల చరిత్ర అందరికి తెలిసిందే..

- జగ్గారెడ్డికి ఈటెలకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా..
- జగ్గారెడ్డి పై ఆరోపణలపై రెండు రోజులు సమయం ఇస్తున్నాం చర్చకు సిద్ధం కావాలి
- సంగారెడ్డి కాంగ్రెస్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మవీన్ గౌడ్ సవాల్



సంగారెడ్డి మే 13 (నగరనిజం న్యూ స్): మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చరిత్ర రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందేనని జగ్గారెడ్డికి ఈటెలకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని, సంగా రెడ్డి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మవీన్ గౌడ్ అన్నారు. మంగళవారం రామచంద్రపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాళు ్ళ మాట్లాడుతూ తమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఓ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి విషయంలో అదేవిధంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సమయంలో జరిగిన యుద్ధం వాతావరణంపై వివరించడం జరిగిందన్నారు. ఎంపీ ఈటెల రాజేందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్రంగా తీవిమర్శించడం జరిగిందని తెలిపారు. దానిని ఖండించిన తమ నాయకుడు జగ్గారెడ్డి పై కొంతమంది ఈటెల రాజేందర్ చెంచాలు అవగాహన రైతంగా ఇస్తానుసారంగా మాట్లాడడం సరికాదని తెలిపారు. జగ్గారెడ్డి పై వ్యక్తిగత విమర్శలు చేయడం వారి స్థాయికి తగదని వివరించారు. జగ్గారెడ్డి చేస్తున్న ప్రజాసేవ జిల్లాలోని కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ తెలుసు అని తెలిపారు. ఈటల రాజేందర్ కమ్యూనిస్టు సిద్ధాంతాలతో రాజకీయాల్లో వచ్చిన ఆయన పార్టీలు ఎందుకు మారడం జరిగిందో బహిరంగంగా చెప్పాలని తెలిపారు. అదే మాదిరిగా టిఆర్ఎస్ పార్టీలో ఆయనని కెసిఆర్ ఎందుకు సస్పెండ్ చేశారు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని వివరించారు. ఈ విషయం తమ నాయకుడు జగ్గారెడ్డి పై విమర్శలు చేస్తున్న చెంచాలకు తెలియదా అని ప్రశ్నించారు. తన అక్రమార్జన లను కాపాడుకోవడానికి కోసమే ఈటల రాజకీయాలు చేస్తున్నారని అది రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు. నిరుపేదల రైతుల భూములను కాజేసిన చరిత్ర ఈటెలదని తెలిపారు. బిజెపి పార్టీలో ఆయనకు సరైన గుర్తింపు లేకపోవడంతో తన ఉనికిని కాపాడడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. మొదట తమ నేత జగ్గారెడ్డి పై విమర్శలు మొదట ఈటల చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. ఈటల కోట్లాది రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తమ నాయకుడు జగ్గారెడ్డి ప్రజల కోసం పనిచేస్తున్నాడని తెలిపారు. డబ్బుల కోసం, అధికారం కోసం అని ఎప్పుడు పాకలాడలేదని వివరించారు. నిరుపేదల కోసం ఆయన జీవితాన్ని దారబోస్తున్నారని తెలిపారు. అప్పులు చేసి మరి ప్రజలకు సేవ చేస్తున్నారని సంగతి ప్రజలందరికీ తెలుసు అని తెలిపారు. అలాంటి నాయకుని పై అనవసరమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈటెల చెంచాలు చేసిన ఆరోపణలపై తాము బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. మీ నాయకుడు ఈటల రాజేందర్ ను తీసుకొని వస్తే పటాన్ చెరు లో అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగ చర్చకు తమ సిద్ధమని తెలిపారు. జగ్గారెడ్డి పై ఆరోపణలు చేసిన రాజేందర్ చెంచాలకు రెండు రోజులు సమయం ఇస్తామని చర్చకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా సంగారెడ్డి ప్రజలకు సేవలు అందించిన జగ్గారెడ్డిని విమర్శించే ముందు మీ స్థాయిని ఒక్కసారి చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్, నాయకులు అక్కలి శ్రీనివాస్, జగన్, రామ్ రెడ్డి, మల్లేష్ తదితరులు ఉన్నారు

# కురుమల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా: కొత్తపల్లి రాజమౌళి

- శంకర్‌పల్లి మున్సిపల్ కురుమ సంఘం అధ్యక్షులు ఏకగ్రీవ ఎన్నిక





శంకర్‌పల్లి మే 13 (నగర నిజం):శంకర్ పల్లి మున్సిపల్ కురుమ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షుని గా కొత్తపల్లి రాజమౌళిని ఎన్నుకోవడం జరిగింది అని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు కిష్టగోని సదానందం, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు నర్సింలు అన్నారు. ఈ సమావేశం వారి సమక్షంలో శంకర్ పల్లి మున్సిపల్ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. గౌరవ అధ్యక్షులు బీర్ల వెంకటేశం (అడ్వకేట్) అధ్యక్షులు కొత్తపల్లి రాజమౌళి, ఉపాధ్యక్షులు కంకంటి బిక్షపతి, సనికే ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బీర్ల సురేష్, సంయుక్త కార్యదర్శి ఈశ్వరయ్య, కార్యదర్శులు చేవెళ్ల పాండు, ఎస్ వెంకటేష్, అంజయ్య, కోశాధికారి రాగులపల్లి రామచంద్రయ్య, సలహాదారులు కే సత్తయ్య, పాండు, దేవ ఈశ్వరయ్య ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తపల్లి రాజమౌళి మాట్లాడుతూ కురుమల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఏఎంసీ చైర్మన్ విరుపాక శ్రీనివాసరెడ్డి



కుకునూరుపల్లి మండలం, మే,13,(నగరనిజం): కుకునూరుపల్లి మండలంలోని రామచంద్రపురం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన బండారి సాయి మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డమైన రవీందర్, లక్ష్మణ్ , తదితరులు పాల్గొన్నారు

నగరనిజం

14 బుధవారం,మే,2025

# 15 ఏళ్ల కలయిక అవధుల్లేని ఆనందం

- అప్యాయ పలకరింపులు.. ఆత్మీయ కరచాలనాలు ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మొయినాబాద్, మే 13(నగర నిజం):ఆప్యాయ పలకరింపులు.. ఆత్మీయ కరచాలనాలు.. భావోద్వేగ సన్నివేశాలు వెరసి పూర్వ విద్యార్థుల సమ్మేళానికి వేదికయింది. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 2009-10 పదో తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఒకే చోట చదువు పూర్తి చేసుకున్నారు. అనంతరం 15 ఏళ్ల తరువాత పూర్వ విద్యార్థుల సమ్మేళన పేరిట ఆత్మీయ సమ్మేళాన్ని మంగళవారం మండలంలోని అజీజ్ నగర్ పరిధిలోని ఓ రిసార్టులో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అప్పట్లో విద్యబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సత్కారించి జ్ఞాపికాలను అందజేశారు. పూర్వ విద్యార్థులు 15 ఏళ్ల తరువాత కలుసుకోవడంతో గతాన్ని నెమరేసుకొని ఆనంతంగా గడిపారు. ఒకరితో ఒకరు గతాన్ని పంచుకున్నారు. అందరూ కలిసి ఒకచోట చేరి భోజనం చేసి జీవిత విశేషాలను పంచుకున్నారు. భవిష్యతులో ఎవరికి కష్టం వచ్చిన వచ్చినా తోటి స్నేహితులకు అండగా నిలబడాలనే నిర్ణయం తీసుకున్నారు. 15 ఏళ్ల తరువాత ఒకే చోట చేరడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు తాజ్ బాబు, అంజయ్య, కృష్ణారెడ్డి, కళావతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమంగా రాత్రి వేళల్లో మట్టి రవాణా.కొండాపూర్ టిజిఐసి పారిశ్రామికవాడలో జోరుగా అక్రమ మట్టి రవాణా

- యదేచ్ఛగా ప్రభుత్వ భూములనుంచే అక్రమంగా మట్టి రవాణా



మెదక్ బ్యూరో/ నగర నిజం: మనోహరాబాద్: ,మండలంలోని కొండాపూర్ టి జి ఐ ఐ సి పారిశ్రామికవాడలో ప్రభుత్వ భూముల నుంచి అనుమతి లేకుండా యదేచ్ఛగా మట్టి దొంగలు అక్రమ రవాణా చేస్తుంటే. అధికారులు మాకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్లాట్ నెంబర్ 18 19 అందులో పరిశ్రమ ఏర్పాటు కొరకు ప్రభుత్వ భూముల నుంచి అర్ధరాత్రి పూట అక్రమ మట్టి రవాణా చేస్తున్నారు. లక్షలు గడిస్తూ అక్రమ మట్టి దొంగలుగా మారారని ప్రజలు వాపోతున్నారు. శనివారం అర్ధరాత్రి పరిశ్రమలకు అనుకూలం ఉన్న ప్రభుత్వ భూములనుంచి అనుమతులేని అక్రమ మట్టి రవాణా చేస్తున్నారు. కానీ అధికారులు మాత్రం నిద్ర మత్తు వీడకుండా మహా ప్రసన్నాలకు అలవాటు పడ్డారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ మట్టి దొంగలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# త్రివిధ దళాలకు దేశం యావత్ అండగా నిలవాలి -బీజేపీ సీనియర్ నేత ఉమామహేశ్వరి రెడ్డి-

- జనహిత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ
- న్యూ ఫ్రెండ్స్ కాలనీ, జనప్రియ రోడ్డులో త్రివిధ దళాలకు మద్దతుగా ర్యాలీ నిర్వహించిన కాలనీవాసులు





రాజేంద్రనగర్, మే 13(నగరనిజం ప్రతినిధి):కాశ్మీర్ ఉగ్రవాదుల ఘాతకం నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైనిక శక్తిని ప్రపంచానికి చాటిన త్రివిధ దళాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకురాలు ఉమామహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా త్రివిధ దళాలు ఏకమై పాకిస్తాన్ ను మట్టి కరిపించాయని ఆమె గుర్తు చేశారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో మంగళవారం నాడు రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని న్యూ ఫ్రెండ్స్ కాలనీ, జనప్రియ మెయిన్ రోడ్ ప్రాంతాల్లో జనహిత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో త్రివిధ దళాలకు మద్దతుగా సంఘీభావ ర్యాలీని నిర్వహించారు.చిన్నా, పెద్ద తేడా లేకుండా కాలనీవాసులంతా జాతీయ పతాకాలను చేతిలో పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగాదారి పొడవునా ఇండియన్ ఆర్మీ తో పాటు త్రివిధ దళాలకు మద్దతుగా నినాదాలు చేసిన కాలనీవాసులు.... పాకిస్తాన్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన బీజేపీ సీనియర్ నాయకురాలు, జనహిత వెల్ఫేర్ సొసైటీ నేత ఉమామహేశ్వరి రెడ్డి.... భారత త్రివిధ దళాల సేవలను ప్రశంసించారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాశ్మీర్ లోకి చొరబడి టూరిస్టులను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడడం అత్యంత హేయనీయమన్నారు. ఉగ్రవాదుల దాడిలో అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆమె విచారం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యవేక్షణలో త్రివిధ దళాలు ఏకమై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు ఆపరేషన్ సింధూరం ద్వారా గుణపాఠం చెప్పాయని ఉమామహేశ్వరి రెడ్డి ప్రశంసలతో ముంచెత్తారు. ఆపరేషన్ సింధూర్ తో భారత సైనిక శక్తిని ప్రపంచానికి చాటినట్లు అయిందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ తరుణంలో దేశం యావత్తు త్రివిధ దళాలకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరోవైపు ఆపరేషన్ సిందూర్ లో భారత సైనికులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆమె విచారం వ్యక్తం చేశారు.



# వనపర్తి పట్టణంలోని రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

- అధికారులకు ఆదేశాలు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా: నగర నిజం మే 14 జిల్లాలో రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం నాడు కలెక్టర్ తన ఛాంబర్ లో వనపర్తి పట్టణం నుండి వెళ్ళే పాన్ గల్, కొత్తకోట, పెబ్బేరు రహదారుల విస్తరణ పై సమీక్ష నిర్వహించారు.రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న షాపింగ్ యజమానులు, ఇళ్ల యజమానులకు నోటీస్ లు జారీ చేసి రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని రెవెన్యూ, రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, రోడ్లు భవనాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుంట్లూరు గ్రామంలోని వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు











రంగారెడ్డి జిల్లా / నగరనిజం: రంగారెడ్డి జిల్లా ,అబ్దుల్లాపూర్ మెట్ మండలం,పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోనీ కుంట్లూరు గ్రామం లోని వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు . ఉదయం నుంచే వయోవృద్ధుల సంక్షేమ సంఘం భవనం ఆవరణలో మహిళలకు ఆటపోటీలు, వినోద కార్యక్రమాలు నిర్వహించారు. వయోవృద్ధులు స్వయంగా ఈ కార్యక్రమాలను నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, బెలూన్ బస్టింగ్ , తదితర వంటి వినోదాత్మక పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి వారిని ప్రోత్సహించారు.మాతృ దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ సంఘ సభ్యులు, మహిళా ప్రతినిధులు, గ్రామ పెద్దలు స్టేజీపైకి వచ్చి తమ అనుభవాలను పంచుకున్నారు. తల్లి అనే పదానికి ఉన్న విలువ, తల్లి ప్రేమ గొప్పతనాన్ని వివరిస్తూ ఎమోషనల్ ప్రసంగాలు చేశారు. మాతృభక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమాన్ని మాతృభక్తి గీతాలు , సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన చామ విక్రమ్ రెడ్డి, సురభి నరసింహారెడ్డిని సంఘం కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. వారిని శాలువాలతో సత్కరించి, స్మృతిచిహ్నాలను అందజేశారు. వారి సేవాభావాన్ని ప్రశంసిస్తూ పలువురు ప్రసంగించారు.చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, నాటికలు సభలోని ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. మహిళలు తమ చేతులతో వండిన వంటకాలను పరిచయం చేస్తూ మాతృత్వానికి గౌరవం కలిగించేలా కార్యక్రమం సాగింది.అంతలోనే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది మందికి పైగా వయోవృద్ధులు , గ్రామస్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమం అంతటా శాంతియుతమైన, ఉల్లాసభరితమైన వాతావరణం నెలకొంది. మాతృత్వానికి అర్థవంతమైన గౌరవం తెలిపేలా ఈ వేడుకలు సాగాయి. అనంతరం వయోవృద్ధుల సంఘం కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ఈ సంక్షేమ సంఘం స్థాపించి 12 సంవత్సరాల అయిందని చామ విక్రమ్ రెడ్డి తల్లి పార్వతమ్మ పేరు మీద స్థాపించి నేటి వరకు దిగ్విజయంగా కొనసాగిస్తున్నామని, ఎంతోమంది వయోవృద్ధులకు ఆరోగ్య శిబిరాలు, కుంటివారికి వీల్ చైర్స్, నడవలేని వారికి కర్రలు, కంటి ఆపరేషన్లు, ఎవరైనా చనిపోతే వారికి ఆర్థిక సాయం చేయడం, మనోధైర్యం నింపడం, ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను దిగ్విజయంగా చేస్తున్నామని, మహిళలును విహార యాత్రలకు తీసుకువెళ్లడం, ఆర్థిక పరిపుష్టి తేవడానికి పొదుపు సంఘాలు కూడా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అదే విధంగా కుంట్లూరు గ్రామంలో వయోవృద్ధులు సంఖ్య పెరగడం వల్ల సంఘం కార్యాలయం స్థలము చిన్నగా ఉన్నందున వయోవృద్ధులకు సరిపోవడంలేదని, ఎన్నోసార్లు రాజకీయ నాయకులకు, కలెక్టర్లకు విన్నపాలు చేసినా కూడా ప్రభుత్వం, నాయకులు,అధికారులు పట్టించుకోవడంలేదని ,మాకు ఎక్కడైనా ఒక వెయ్యి గజాల స్థలము ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు చామ విక్రమ్ రెడ్డి, అధ్యక్షులు సురభి నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాడుగుల అంజయ్య గౌడ్ ,గౌర ఉపాధ్యక్షులు బద్దం రాంరెడ్డి ,పడమటి సాయిరెడ్డి, ఉపాధ్యక్షులు వివిఎస్. రఘు శ్రీ విశ్వకర్మ ,పల్లె అంజిరెడ్డి, జోర్క బిక్షపతి, కోశాధికారి పడమటి యాదిరెడ్డి, పొదుపు సంఘం అధ్యక్షులు పెద్దటి నరసింహారెడ్డి, సంయుక్త కార్యదర్శిలు శ్రీ పాటి సుదర్శన్ రెడ్డి, బద్దం అంజయ్య గౌడ్, మాడుగుల శ్రీనివాస్ గౌడ్, ఆడిటర్ కావలి మాణిక్యం, గౌరవ సలహాదారులు చామ రంగారెడ్డి ,చామ నరేందర్ రెడ్డి ,చామ వెంకటరెడ్డి, సలహాదారులు చామ శ్రీనివాస్ రెడ్డి, బంగారు లక్ష్మయ్య , జోర్క నరసింహ ముదిరాజ్, వాకిట సుదర్శన్ రెడ్డి, భజన నిర్వాహకులు శీలం కృష్ణయ్య గౌడ్, వాడెపు నరసింహ చారి ,పొదుపు సంఘం గ్రూప్ 1 కెవి. అంకయ్య, పొదుపు సంఘం గ్రూప్-2 చింతకుంట్ల దయాకర్ రెడ్డి, పొదుపు సంఘం ఆడిటర్ వాడెపు నరసింహ చారి ,మహిళలు చామ జగదీశ్వరి, చామ భారతమ్మ, బంగారు లలిత ,గుర్రం శ్యామలమ్మ,, చిల్లోజు బాలమణి, వయోవృద్ధులు, స్థానిక గ్రామస్తులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.





# రైతులకు ఇబ్బంది కలగకుండా వరి ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు సూచించారు



వనపర్తి జిల్లా : నగర నిజం మే 14 జిల్లా వ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాల దగ్గర రైతులకు లారీల ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని త్వరగా వరి కొనుగోలు కేంద్రాల నుంచి గోదాములకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. మంగళవారం నాడు కలెక్టర్ తన ఛాంబర్ లో వరి కొనుగోలు పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.అకాల వర్షాలు పడుతుండటంతో రైతులు వరికొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు పడే అవకాశం ఉందని, అందువల్ల వరి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తూకాలు చేసి వెంటనే పంపాలని సూచించారు. సన్నరకంతో పాటు దొడ్డు రకం వడ్లు తూకాలు చేసిన వెంటనే గోదాములకు పంపాలని సూచించారు.అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు ,సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్,డి ఆర్ డి ఏ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్ డి ఎం రమేష్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# వరి ధాన్యం కొనుగోలు తూకం విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు కలెక్టర్

- రబీలో జిల్లాలో 400 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- జిల్లాలో 03 లక్షల 50 మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలుకు అంచనా
- ఇప్పటివరకు 1 లక్ష 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- కొనుగోలు చేసిన ధాన్యానికి 36192 మంది రైతులకు గాను 181 కోట్ల రూపాయలు రైతుల ఎకౌంట్లో సకాలంలో డబ్బులు జమ
- తూకంలో పారదర్శకత పాటించాలి కలెక్టర్
- కొనుగోలు కేంద్రాలలో కావాల్సిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ బ్యూరో/ నగర నిజం : వరి ధాన్యం కొనుగోలు తూకం విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చిన్న శంకరంపేట్ మండలం గవ్వల పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం మరియు వాయుపుత్ర రైస్ మిల్లు సంబంధించిన గోదాం ను కలెక్టర్ పరిశీలించారు.

**● ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..**

జిల్లాలో యాసంగి కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు వారు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలనితీసుకువస్తారని పరిశుభ్రమైన ధాన్యానికి కొనుగోలు తీసుకువచ్చి మద్దతు ధర వచ్చే విధంగా రైతులకు అవగాహన చేయాలన్నారు. తూకం విషయంలో పారదర్శకత అవసరమని ఎటువంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇప్పటివరకు జిల్లాలో 1,80,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 36,192 మంది రైతులకు గాను 181 కోట్ల రూపాయలు రైతుల ఎకౌంట్లో సకాలంలో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు71 మిల్లుల లకు ధాన్యం ఎగుమతి చేస్తున్నామని, ధాన్యం అన్లోడింగ్ విషయంలో సమస్యలు తలెత్తకుండా రెవెన్యూ శాఖ ద్వారా ఒక అధికారి నియమించి ప్రత్యేక ప్రణాళిక ద్వారా చర్యలు చేపడుతున్నామన్నారు. మిల్స్ కొనుగోలు చేసిన ధాన్యానికి స్థలం సరిపోకపోతే13,000 మెట్రిక్ టన్నుల కెపాసిటీ కలిగిన కొన్ని గోడౌన్స్ లీజుకు తీసుకొని అందులో నిల్వ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు రైతులు ఎవరికీ ఇబ్బంది లేకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి గాను రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పేమెంట్ పెండింగ్ జరగాల్సిన ధాన్యానికి విషయంలో మిల్లర్స్ అంగీకార పత్రం తీసుకుని 48 గంటల్లో అకౌంట్లో డబ్బులు అయ్యేవిధంగా చూస్తున్నామన్నారు. రాబోవు 15 రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని అంచనా వేయడం జరిగిందన్నారు.రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సహకరించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శంకరంపేట తాసిల్దార్ మన్నన్ , కొనుగోలు కేంద్ర నిర్వాహకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రూ:1 లక్ష 25 వేల బాధిత కుటుంబానికి - ఎల్ ఓ సి - అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి-



వనపర్తి జిల్లా : నగర నిజం మే 14 పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన బూసని అశోక్ కుమారుడు గౌతమ్ ప్రమాదవశత్తు రోడ్డు ప్రమాదంలో కాళ్లను కోల్పోయాడు ఈ క్రమంలో వైద్యం చేయించుకునేందుకు తమ ఆర్థిక స్తోమత లేదని, వైద్యపరమైన ఆర్థిక సహాయ సహకార అందించాలని కుటుంబ సభ్యులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ని కోరడంతో అందుకు స్పందించిన ఆయన ప్రభుత్వ పరంగా చికిత్స నిమిత్తం 1లక్ష 25 వేల రూపాయల ఎల్ ఓ సి ని మంజూరు చేయించారు.మంజూరైన ని మంగళవారం ఎమ్మెల్యే హైదరాబాదులోని తన కార్యాలయం లో బాలుడి తండ్రి అశోక్కు అందజేశారుఆపద కాలంలో ఆర్థిక స్తోమత లేని తమ కుటుంబానికి ఎమ్మెల్యే అండగా నిలిచారని అడిగిన వెంటనే ప్రభుత్వపరంగా ఎల్.ఓ.సి మంజూరు చేయించి తన కుమారుడికి వైద్యపరమైన సహాయం అందించినందుకు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు

# క్రీడా అధికారి ఆదేశాలతో నిర్వహిస్తున్న సాఫ్టాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్



మెదక్ బ్యూరో/ నగర నిజం: మనోహరాబాద్: లో జిల్లా కలెక్టర్ జిల్లా యువజన క్రీడా అధికారి ఆదేశాలతో నిర్వహిస్తున్న సాఫ్టాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను జిల్లా విద్యాధికారి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా సాఫ్టాల్ అసోసియేషన్ సెక్రెటరీ శ్యాంసుందర్ గారు మరియు మెదక్ జిల్లా సాఫ్టాల్ అసోసియేషన్ ట్రెజరర్ గోవర్ధన్ గౌడ్ పాల్గొన్నారు.

# పునీత అంతోని మహోత్సవంలో ఎమ్మెల్యే



**ఇబ్రహీంపట్నం, మే 13 ( నగరనిజం ) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడలో జరిగిన పునీత అంతోని వారి మహోత్సవమునకు గుడి పండుగకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ హరిత యాదగిరి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, సామా భీమ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.**

# అక్రమంగా మట్టి తరలిస్తున్న 5 ట్రాక్టర్లు ను పట్టివేత

**● ఆత్మకూరు : ఎస్ ఐ వి నరేందర్**





వనపర్తి జిల్లా: నగర నిజం మే 14 ఆత్మకూరు మండలం జూరాల ప్రాజెక్టు శివారు నుంచి ఆత్మకూరు పట్టణానికి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మంగళవారం నాడు సాయంత్రం సమయంలో అక్రమంగా మొరం రవాణా చేయుచున్న ఐదు ట్రాక్టర్లను మా యొక్క సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు ఆత్మకూరు శివారులో పట్టుకొని ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. పై ఐదు ట్రాక్టర్ల పై చట్టరీత్యా తగు చర్య తీసుకోవాల్సిందిగా ఆత్మకూర్ తాసిల్దార్ కి సమాచారం ఇవ్వడం జరిగింది.ఎవరైనా అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక , మొరం, మట్టి, తరలించినట్లయితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది.

# సైబర్ నేరాలపట్ల మోస పోకుండా అవగాహన పెంచుకోవాలి

**● పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆత్మకూరు : ఎస్ ఐ నరేందర్**



వనపర్తి జిల్లా: నగర నిజం మే 14 ఆత్మకూరు మండలం సైబర్ నేరాల పట్ల అపరిచిత వ్యక్తుల నుంచి మోసపోకుండా మంగళవారం నాడు పట్టణంలోని ప్రజలకు ఈ విధంగా అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ మీ అకౌంట్ కు సంబంధించి వచ్చే ఫోన్ కాల్స్ ని నమ్మవద్దు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి వివరాలను అడిగితే చెప్పవద్దు.వాట్సప్ గ్రూపులలో వచ్చే ఎ పీ కె ఫైల్స్ ని మన ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవద్దు.మీకు లాటరీ తగిలిందని మీ అకౌంట్ కు సంబంధించిన వివరాలు తెలపండి అని అంటే నమ్మవద్దు. మీ ఆధార్ కార్డు లేదా మీ క్రెడిట్ కార్డు లేదా మీ బ్యాంక్ అకౌంట్ క్లోజ్ చేస్తున్నామని అప్డేట్ గురించి మిమ్మల్ని ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంప్రదిస్తే నమ్మవద్దు.మీ పేరు పై పార్సిల్ వచ్చింది అని ఎవరైనా మిమ్మల్ని బెదిరింపులకు గురిచేసిన లేదా డబ్బులు పంపమని బెదిరించిన నమ్మవద్దు, ఎవరికి డబ్బులు పంపవద్దు. మీకు వాట్సాప్ లో వీడియో కాల్ చేసి మేము సైబర్ క్రైమ్ పోలీసులము మీరు సైబర్ క్రైమ్ చేశారు మీ పై సైబర్ కేసు నమోదు చేస్తున్నాముఅంటే నమ్మవద్దు.వాక్ యాప్ వాక్ యాప్ లాంటి నకిలీ యాప్ లలో పెట్టుబడులు పెట్టరాదు. హెల్ప్ లైన్ నెంబర్ ల కోసం గూగుల్ లో ఆన్లైన్లో లో సెర్చ్ చేయరాదు.వాట్సాప్ ల టెలిగ్రామ్ ఇంస్టాగ్రామ్ ఫేస్బుక్ మరియు ఇతర యాప్లలో వచ్చే లింకులపై క్లిక్ చేయరాదు.ఇట్టి కార్యక్రమంలో ఎ ఎస్ ఐ రోషయ్య, కానిస్టేబుల్ భూపాల్, పుష్పలత, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు

# పోగొట్టుకున్న మొబైల్ -సి ఇ ఐ ఆర్ - పోర్టల్ ద్వారా సేకరించి అప్పగించిన బాధితుడికి




**● ఆత్మకూరు: ఎస్ ఐ నరేందర్**

వనపర్తి జిల్లా: నగర నిజం మే 14 ఆరెపల్లె గ్రామానికి చెందిన చిన్నపాగా అశోక్, తండ్రి బాలన్న తేదీ. 16.04.2025 న ఆరెపల్లె నుండి ఆత్మకూరు కి తన యొక్క మోటార్ సైకిల్ పై వస్తుండగా మార్గమధ్యలో తన యొక్క మొబైల్ ఫోన్ ని పోగొట్టుకోవడం జరిగింది. వెంటనే ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా ఆత్మకూరు పోలీసులు సి ఇ ఐ ఆర్ అప్లికేషన్ ద్వారా బాధితుని ఫోన్ నీ హైదరాబాద్ లో ట్రేస్ చేసి మంగళవారం నాడు అతనికి పోగొట్టుకున్న మొబైల్ ని అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేయడం ఏమనగా ఎవరైనా తమ యొక్క మొబైల్ ఫోన్ ని పోగొట్టుకున్న లేదా ఎవరైనా దొంగిలించిన వెంటనే సి ఇ ఐ ఆర్ పోర్టల్ లో తమ ఫోన్ యొక్క వివరాలు నమోదు చేయవలసిందిగా కోరడమైనది మొబైల్ తిరిగి సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా స్వీకరించి మాకు మొబైల్ అప్పగించినందుకు ఎస్సై నరేందర్ కి చిన్నపాగ అశోక్ కృతజ్ఞలు తెలియచేయడం జరిగింది.

# భగత్ సింగ్ నగర్‌లో రోడ్డు మార్గంలో ఉన్న ట్రాన్స్ఫర్‌ను సమస్యను వెంటనే పరిష్కరించాలనీ

**● విద్యుత్ అధికారులకు విజ్ఞప్తి చేసిన**

**● 22 వ వార్డు ప్రజా సేవకుడు మెకానిక్ శ్రీనన్న**



వనపర్తి పట్టణం భగత్ సింగ్ నగర్ ఈద్గా మసీద్ గేటు ముందర ఉన్న ట్రాన్స్ఫార్మర్ రోడ్డు మధ్యలో కిందికి ప్రమాదకరంగా వున్నది. సోమవారం రాత్రి వచ్చిన వర్షానికి కరెంట్ వైరు లోపల ఉండే అల్యూమినియం తీగ బయట కి రావడంతో అట్టి వైరుకి 22 వ వార్డు నాయకుడు మెకానిక్ శ్రీను టేపు చుట్టినాడు. మెకానిక్ శ్రీను మాట్లాడుతూ విద్యుత్ అధికారులు ఇట్టి ట్రాన్స్ఫారంని ఎత్తైన స్తంభం పై ఏర్పాటు చేసి దానిపై ఉంచాలని, రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాన్ని ప్రక్కకి జరపాలని, కిందికి ప్రమాదకరంగా ఉన్న వైర్లని పైకి మార్చాలని, నిత్యం ప్రజలు, వాహనాలు తిరిగే రోడ్డు కాబట్టి ఎలాంటి ప్రమాదం జరగక ముందే విద్యుత్ అధికారులు స్పందించి ఇట్టి పనులను ప్రజల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని వీలైనంత త్వరగా ఈ యొక్క సమస్యను పూర్తి చేయాలని 22వ వార్డ్ నాయకులు మెకానిక్ శ్రీను విద్యుత్ అధికారులకు కోరడం జరిగింది. ఈ సమస్యపై ఆయనతోపాటు , వార్డ్ ప్రజలు , నాయకులు, శ్రీనన్న అభిమానులు తదితరులు ఉన్నారు.

# రాజేంద్రనగర్‌లో 12 కిలోల గంజాయి పట్టివేత

- పక్కా సమాచారంతో పిల్లర్ నంబర్ 240 వద్ద మాట వేసి గంజాయి స్మగ్లర్ ఆట కట్టించిన శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు
- సుదీప్ కుమార్ జేనా అరెస్ట్
- నిందితుడు ఒరిస్సా వాసిగా గుర్తింపు





రాజేంద్రనగర్, మే 13(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ పరిధిలో గంజాయి స్మగ్లర్ ఆట కట్టించారు శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు. ఒరిస్సా కు చెందిన నిందితుడు సుదీప్ కుమార్ జేనా నేను నిందితుడి ఆట కట్టించిన ఎక్సైజ్ పోలీసులు....11.825 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం నాడు ఒక ప్రకటనలో గంజాయి స్వాధీనం వివరాలు వెల్లడించారు ఎక్సైజ్ పోలీసులు. గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి ఖచ్చితమైన సమాచారం అందుకున్న శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు ఈ మేరకు రాజేంద్రనగర్ పరిధిలో దాడులు నిర్వహించారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ ఏఈఎస్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు....డిప్యూటీ కమీషనర్ దశరథ, డిపిఈవో కృష్ణప్రియ పర్యవేక్షణలో ఈ మేరకు సోదాలు నిర్వహించిన శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు గంజాయి స్మగ్లర్ ఆట కట్టించారు. రాజేంద్రనగర్ పరిధిలోని పీవీ నరసింహారావు ఎక్స్ ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 240 వద్ద మాటు వేసి గంజాయి స్మగ్లింగ్ గుట్టును రట్టు చేశారు. ఈ మేరకు నిందితుడు సుదీప్ కుమార్ జేనా ను అరెస్టు చేసి 11.825 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ పోలీసులు ప్రకటించారు. నిందితుడు ఒరిస్సా నుండి గుట్టు చప్పుడు కాకుండా గంజాయిని అక్రమంగా తరలించి రాజేంద్రనగర్ పరిధిలోని ఆరాంఘర్, చింతల్ మెట్ ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు. ఈ వేరొక నిందితుడిపై ఎన్ డిపిఎస్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎక్సైజ్ పోలీసులు మంగళవారం నాడు వెల్లడించారు.

# విద్యుత్ సమస్యను పరిష్కరించిన అధికారులు



**మహేశ్వరం మే 13 (నగరనిజం) : ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు పులిమామిడి విద్యుత్ సబ్ స్టేషన్ లైన్ మెన్ రామనాథం పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి సబ్ స్టేషన్ పరిధిలో అధిక లోడుతో నిత్యం విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఏర్పడుతున్నామని స్థానిక ప్రజలు విద్యుత్ అధికారులను కోరడంతో లైన్ మెన్ రామనాథం నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను అందుకు వేయి వేణుగోపాల్ రెడ్డి మంజూరు చేయించారు. బుధవారం నాడు నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను బిగించడంతో గ్రామంలో అధికలోడు సమస్య తీరిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. గతంలో ఉన్న ఒక్క ట్రాన్స్ ఫార్మర్ తో తీవ్ర ఇబ్బందులు పడేవారమని ప్రజలు తెలిపారు. ఇప్పుడు ఆ సమస్య తీర్చినందుకు గ్రామస్తులు విద్యుత్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది అబ్బాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.**

## సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఈ) ఫలితాలలో

# జీ హై స్కూల్ 100 శాతం ఉత్తీర్ణత



హయత్ నగర్ ,మే,13(నగరనిజం) : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఈ) 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. ఈ సందర్భంగా హయత్ నగర్ క్యాంపస్‌లోనీ జి హై స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణంగా నిలిచింది. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విభాగాల్లో ఒక్కరు కూడా ప్రతిభ కనబర్చడంపై పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణ దేవి శ్రీవత్సవ, సీఈఓ గిరిజా రెడ్డి, డైరెక్టర్లు సుదర్శన్ రెడ్డి, అనంతరెడ్డి, నాగేంద్రబాబు మాట్లాడుతూ... మా విద్యార్థులు ఈ గొప్ప ఫలితాలు సాధించడంలో ప్రధాన కారణం ఒత్తిడి లేకుండా విద్యాబోధన, ప్రోత్సాహకరమైన శిక్షణ పద్ధతులు, అంతర్జాతీయ స్థాయి క్రీడా సదుపాయాలు, ఇండోర్ గేమ్స్, యోగా, ధ్యానం వంటి అంశాలు అని తెలిపారు. అదే విధంగా నిపుణులైన ఉపాధ్యాయుల బోధన, విద్యార్థులపై మేనేజ్‌మెంట్ నిరంతర శ్రద్ధ, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని వివరించారు.ఈ ఫలితాల్లో ప్రత్యేకంగా కుర్ర అన్విత 97.20 శాతం, అక్షత పాటక్ 97 శాతం, జెమిమ రాపాక 97 శాతం మార్కులతో స్కూల్‌కు అత్యుత్తమ ర్యాంకులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించి, వారు సాధించిన విజయాలకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల సాధన కొత్త రికార్డులకు నాంది పలుకుతుందంటూ వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

NN

NEWS

నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,

RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE